విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

### 9వ తేదీ నుంచి 29 వరకు అమలు

### కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 85 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 8 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

- పరిగిలో భూములు లాక్కునే యత్నం
- సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**హైదరాబాద్,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన

మిగతా 2వ పేజీలో..

## బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
- రెచ్చగొట్టే ప్రకటనలై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు

మిగతా 2వ పేజీలో..

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా



**టెహ్రాన్,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా-ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని

మిగతా 2వ పేజీలో..

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

### ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా

### రాష్ట్రాలకు సూచించిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఏప్రిల్7 :** వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి

మిగతా 2వ పేజీలో..

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

### చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం



**అమరావతి,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని,

మిగతా 2వ పేజీలో..

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

- 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



**న్యూఢిల్లీ,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ..

## రాజధానిగా అమరావతి చట్టబద్ధత

### గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం





**అమరావతి,ఏప్రిల్7 ( చట్టం న్యూస్) :** రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల

మిగతా 2వ పేజీలో..

## ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

- నేడు వాటి కార్యాలయాల ముందు నిరసనలు
- ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స



**విశాఖపట్నం,ఏప్రిల్7( చట్టం న్యూస్) :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన

మిగతా 2వ పేజీలో..

# రుషికొండ భవనాల వినియోగం

### ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం



**అమరావతి,ఏప్రిల్7( చట్టం న్యూస్) :** విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

## గడువుకు ముందే దాడులు

- ఖర్గ్ ద్వీపంపై బాంబులు
- చూస్తూ ఊరుకోమని ఇరాన్ హెచ్చరిక



**వాషింగ్టన్,ఏప్రిల్7 :** పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత చేదాటుతున్నాయి. ట్రంప్ హెచ్చరించినట్లుగానే గడువుకు ముందే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టాయి. విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై

మిగతా 2వ పేజీలో..

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు



**మొదటి పేజి తరువాయి..**
సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.

## కల్పక్కంలో ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్

### అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు
### ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

**మొదటి పేజి తరువాయి..**
అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.
పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

**మొదటి పేజి తరువాయి..**
రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

**మొదటి పేజి తరువాయి..**
సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీస్)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

# రాజధానిగా అమరావతి చట్టబద్ధత

**మొదటి పేజి తరువాయి..**
బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

**మొదటి పేజి తరువాయి..**
దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10–50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దీన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# గడువుకు ముందే దాడులు

**మొదటి పేజి తరువాయి..**
కూడా అమెరికా క్షిపణి దాడులు చేసింది. అలాగే కరాజ్ నగరంలో విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చమురు కేంద్రమైన ఖార్గ్ ద్వీపాన్ని లక్ష్యంగా చేసుకుని పలు దాడులు జరిగాయని ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ పేర్కొంది. ఇక ఇరాన్‌లో రైల్వే సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఇరానీయులు రైళ్ల ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అంటే రైళ్లను ఇజ్రాయెల్ టా÷–గ్గ÷ట్ చేసుకుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ ముందుగా స్టేషన్లు, రైలు సర్వీసులను నిలిపివేసింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియా యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. అంతేకాకుండా పలువురు కీలక నేతలు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో చెలరేగిపోయింది. గల్ఫ్ దేశాలు లక్ష్యంగా క్షిపణులు ప్రయోగించింది. అంతేకాకుండా హార్మూజ్ జలసంధిని మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అయితే హార్మూజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. ఒప్పందం చేసుకోకపోతే 48 గంటల్లో ఇరాన్‌ను సర్వ నాశనం చేస్తామని ట్రంప్ బెదిరించారు. అయితే ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టా÷–గ్గ÷ట్లపైనా అమెరికా– ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది. తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్–అమెరికాకు ఇరాన్ హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని..ఇక తమ సహనం నశించిందని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని. .చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంతరాయం కలిగిస్తామని హెచ్చరించింది.

# సామాన్యుడి ధైర్యం.. సమాచార హక్కు చట్టం...

- రాష్ట్రస్థాయి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అవగాహన సదస్సు రవీంద్ర భారతిలో నిర్వాహణ
- ప్రజల్లో చైతన్యం పెంచేందుకు మీడియా ఎన్జీవోల పాత్ర కీలకం
- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ



**పటాన్‌చెరు (చట్టం) ప్రతినిధి.:** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ అన్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర్య స్రవంతి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం మాజీద్ అలీ మాట్లాడుతూ.. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదని తెలిపారు. సమాచార హక్కు చట్టం మాత్రమే కాదు- పాలనలో పౌరులు భాగస్వామ్యం కావడం అని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు. 2005లో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందని,దీనితో పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పారు. జవాబుదారీతనం పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పీఐవో, ఏపీఐవో ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం 2005 లోని అంశాలు, ఆర్టిఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర్య స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగటి రాజ్ కుమార్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలం

**సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి**




**భూదాన్ పోచంపల్లి ; ఏప్రిల్ 07 (చట్టం ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం రైతన్నకి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అఖిల భారత కిసాన్ సంగ్ కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు . పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలు మంగళవారం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న దాదాపు 14 కోట్ల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాలు విత్తన , విద్యుత్తు , బిల్లుల ద్వారా రైతులను మరింత కష్టాల్లోకి నెట్టే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు . రైతు బీమా రుణమాఫీ దాదాపు 30 శాతం అర్హులైన రైతులకు అంద లేదన్నారు . వ్యవసాయ రంగం అభివృద్ధి అంటున్న ఏటా 460 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు . ఈనెల 13న ఇందిరా పార్క్ లో రైతు సమస్యల పై ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ , తీగల సాగర్ , జహంగీర్ , కొండమడుగు నరసింహ , గూడూరు అంజిరెడ్డి , మేకల అశోక్ రెడ్డి , కోట రామచంద్రారెడ్డి , మాలూరి బాలరాజు , గడ్డం వెంకటేశం పాల్గొన్నారు .

# పదో వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తా...

**సొంత ఖర్చులతో బోరు వేయించిన 10 వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్.**



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, ఏప్రిల్07 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని పదో వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ తెలిపారు. వార్డులోని గడి పక్కన ప్రజలు నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు.అని తెలిసి తన సొంత ఖర్చులతో మంగళవారం బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఉప్పల్ రెడ్డి,రాంరెడ్డి,మోహన్ రెడ్డి, నర్సింగోజు భగవంతయ్య, గూడ శ్రీనివాస్,నర్సింగోజు నరసింహాచారి,ఆకారపు సురేష్, నర్సింగోజు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

**మొదటి పేజి తరువాయి..**
మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

# బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

**మొదటి పేజి తరువాయి..**
నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.


# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

**మొదటి పేజి తరువాయి..**
కూడా వార్తలు వచ్చాయి. మొజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు. కాగా, మోజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.

# సంగీత కళాకారుడు పప్పూరు నారాయణస్వామి ఆధర్వంలో మండల ఆరాధన

**నార్పల ఏప్రిల్ 7 (చట్టం) న్యూస్ :** నార్పల మండలం బి పప్పూరు గ్రామానికి చెందిన సీనియర్ హార్మోనిస్ట్ వాస్తు జ్యోతిష్య పండితులు ఆధ్యాత్మిక గురువు డాక్టర్ రేట్ అవార్డు గ్రహీత బి పప్పూరు నారాయణస్వామి గారి మండలారాధన కార్యక్రమం తన స్వగ్రామంలో జరిగినది నారాయణస్వామి గారు 81వ సంవత్సరములో మరణించగా 65 సంవత్సరాలుగా సంగీత విధ్వాన్సులుగా అనుభవం కలిగి వేల మంది శిష్యులను తయారు చేశారు ఢిల్లీ స్థాయిలో పేరు గడ్డించిన తబలా విద్వాన్ జాలప్ప గారి తమ్ముడు నారాయణస్వామి జ్యోతిషంలో మంచి అనుభవం గడించిన నారాయణస్వామి 2026 ఫిబ్రవరి 26 తేదీ తన మరణం సంభవిస్తుందని ముందుగానే తెలియజేసి అదే రోజు శివైక్యం చెందారు వంశ పరంపర సంగీతాన్ని కలిగిన నారాయణస్వామి తన విద్యను అంతము కాకుండా తన కుమారుడగు ఎం రవీంద్ర గారికి హార్మోనియం వాస్తు జ్యోతిష్యం అను ఇంటివిద్యను నేర్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పీఠాధిపతులు ఆధ్యాత్మిక గురువులు సంగీత







కళాకారులు హాజరై ఉపన్యాసాలు సంగీత కచేరీలు భజనలు కూచిపూడి భరతనాట్యం వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు జిల్లా రెవెన్యూ అధికారి ఏ మలోల డిఆర్ఓ అదనపు జిల్లా మెజిస్ట్రేట్ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల గారు శాస్త్రీయ సంగీత పాటలు పాడి ప్రజలను ఉర్రూతలూగించారు

---------

# డిహెచ్పిఎస్ రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల.భూమేశ్వర్.**

**పెగడపల్లి, ఏప్రిల్ 07 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల. భూమేశ్వర్ ఆధ్వర్యంలో రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ జరిగినది భూమేశ్వర్, మాట్లాడుతూ దళితులను రక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని పూర్తిగా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు దళితులకు సంబంధించిన రాజ్యాంగ చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని నిరుపేద దళితులకు అన్యాయం జరుగుతుందని అన్నారు




స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ దళితుల దళితులపై జరుగుతున్న దాడులు ఆగట్లేదని తలరాతలు మారలేదని అన్నారు ఇంకా కొన్ని గ్రామాల్లో అంటరానితనం కుల వివక్షత కొనసాగుతుందని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు కూడా దళితుల పట్ల వివక్షత చూపుతున్నాయని కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వ ఆయాయంలో దళితులకు స్వేచ్ఛ లేదని దళితులను గుడిలోనికి రానివ్వట్లేదు చర్చిలకు వెళ్ళనివ్వట్లేదు అని అన్నారు గౌరవ సుప్రీంకోర్టు క్రిస్టియన్ గా మారితే చర్చికి వెళ్లితే మీ రిజర్వేషన్లు ఎస్సీ హోదా రిజర్వేషన్లు రద్దు అవుతాయని తీర్పు ఇవ్వడం ద్వారా ఎస్సీలు భయాందోళన గురించి గురవుతున్నారని అన్నారు గౌరవ కోర్టు ప్రభుత్వాలు పునర్ పరిశీలించాలని అన్నారు లేకపోతే దశలవారుగా ఉద్యమాలు పోరాటాలు ఆందోళనలు తప్పవని అన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయాలని ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళితులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు మహాసభను ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శనిగర ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్,మండల కన్వీనర్ బొమ్మెన పురుషోత్తం,మెడపట్ల రాజయ్య,దొండ సంతు, ఎలగందుల చంద్రయ్య, ఎలగందుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం.

- **సింహాచల క్షేత్రాన్ని దర్శించుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు.**
- **సింహాచలం ...**

పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు మంగళవారం సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు స్వాగతం పలికారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద పర్యవేక్షణ అధికారి, బి సత్య శ్రీనివాస్ అర్చకులు వేదమంత్రాలు మరియు నాదస్వర వాయిద్యాల నడుమ ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలోని అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి గర్భాలయంలో ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఎమ్మెల్యేను శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి.

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**పెగడపల్లి, ఏప్రిల్ 07 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కేంద్రం లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపల్లి సత్యం,మాట్లాడుతూ బాసరలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చేసిన వ్యాఖ్యలు మహిళలను అవమాన పరిచే విదంగా ఉన్నాయని ముఖ్యమంత్రి మహిళలకు వెంటనే భేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్,డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే పెళ్లి కొడుకు ఆరు ఫీట్ల ఎత్తు ఉండి కండలు తిరగబడితే మాత్రం పెళ్లి అయ్యాక మూడు నెలలకే పిల్లలు పుడతారా అని వచ్చేసారి మహిళకు చిలుక పచ్చ రంగు చీరలు పంపిణీ చేస్తామని అవి కట్టుకొని వారి భర్తల ముందు చిలకల్లాగ కనపడాలని చేసిన వ్యాఖ్యలు యావత్ తెలంగాణా మహిళా లోకానికి అవమానకరమని అన్నారు. ఒక భాధ్యతయుతమైన ముఖ్యమంత్రి హోదాలో అలా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. 2023 డిసెంబర్ 9న సోనియా గాంధీ, జన్మదినాన్ని పురస్కరించుకొని ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నా ముఖ్యమంత్రి మాటమార్చి 100రోజులకు పొడిగించి రెండున్నర సంవత్సరాలు దాటిన అమలు చేయలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తెలంగాణాలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పుకోవడం సొంత డబ్బా కొట్టుకోవడం లాంటిదని అన్నారు.

# రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉరదు కళ్యాణి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ

**నార్పల ఏప్రిల్ 7, (చట్టం) న్యూస్ :** అనంతపురం జిల్లా మహిళా విభాగం సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి గారిని మరియు మహిళా విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ



# అనంతగిరి మండలంలో ఎంపీ గుమ్మ తనూజ రాణి... పర్యటన

**-- పార్టీ బలోపేతంపై దృష్టి**



అనంతగిరి మండలంలో పర్యటించిన అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనూజ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిలకలగెడ్డ పంచాయతీలో అనంతగిరి ఎంపీపీ మతి తడబారికి మితుల గారి నివాసంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సమస్యలను నాయకులు ఎంపీ గారికి విన్నవించగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.

తదనంతరం అనంతగిరి మండల అధ్యక్షులు సూర్యనారాయణ గారి ఆహ్వానం మేరకు రాప కుటుంబ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మాజ్జి ఎమ్మెల్యే శోభా హిమావతి.. ఎంపీపీ తడబారికి మితుల.., మండల ఆధాక్షులు సూర్యనారాయణ.., ఎంపీటీసీలు జయశ్రీ, అరుణ, శ్రావణి.., మాజీ ఎంపీపీ రమణమ్మ.. మాజీ సర్పంచ్లు మజ్జి అప్పారావు, పొట్టమ్మ..,రమేష్.., నాయకులు, కిరణ్, దోనేరు డేనియల్... పాల్గొన్నారు.



# డాక్టర్ రామ్‌కుమార్ సేవలు అభినందనీయం

- **నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు**
- **ప్రారంభించిన విశాఖ సీపీ బగ్చీ**







**విశాఖపట్నం, ఏప్రిల్ 7:....**11 ఏళ్ల క్రితమే లక్ష్మీగాయత్రి పేరిట ట్రస్టు, ఆస్పత్రి ప్రారంభించి, ఇప్పటి వరకు 600వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్‌కుమార్ సేవలు అభినందనీయమని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ కొనియాడారు. లక్ష్మీ గాయత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఉన్న నిరాశ్రయ గృహం లో ఉచిత వైద్య సేవల్ని సీపీ బగ్చీ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెలా పేదల కోసం శిబిరాల్ని ఏర్పాటు చేసి, ఉచితంగా వైద్యం, మందులు అందజేస్తున్న రామ్‌కుమార్‌ను సీపీ అభినందించారు. ఈ సారి ప్రత్యేకంగా నిరాశ్రయుల కోసం డాక్టర్ రామ్‌కుమార్ 20బియ్యం బస్తాల్ని కూడా అందజేశారన్నారు. ప్రతి నెల కూడా 20 బియ్యం బస్తాలని ఇస్తామని కె.వి.రాంకుమార్ అన్నారు.'ఆపరేషన్ జ్యోతిర్గమయ'లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి మందుల్ని అందుబాట్లో ఉంచడంపై పేదలు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలు, వృద్ధులు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించొచ్చని, మందులు నిత్యం అందుబాట్లో ఉంటాయని ఈ సందర్భంగా రామ్‌కుమార్ తెలిపారు. వృద్ధులకు అల్పాహారం పెట్టించారు. కార్యక్రమంలో లక్ష్మీగాయత్రి ఆస్పత్రి డాక్టర్స్ రమేష్, ఆనంద్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ప్రతినిధి వాకా సునీత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అధినేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి..

**శ్రీవారి పంచలోహ విగ్రహ అందజేత**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిగూడెంలో మంగళవారం కలిసి శ్రీవారి పంచలోహ విగ్రహాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఇటీవల విజయవంతంగా జరిగిన క్యాడర్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ప్రక్రియ, దక్షిణ నియోజకవర్గం లో రాజకీయ అంశాలుపై మాట్లాడారు. అలాగే ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఆ డేటాను కూడా త్వరలో అందజేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధినేతకు తెలియజేశారు. పార్టీని మరో అంత బలోపేతం చేసే దిశగా క్యాడర్ను, కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు అన్నారు. ఇటీవలే పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర జిల్లా స్థాయిలో గుర్తింపు లభించిన కొంతమంది దక్షిణ వైసిపి నేతలను జగన్మోహన్ రెడ్డికి వాసుపల్లి గణేష్ కుమార్ పరిచయం చేసారు. అనంతరం వారితో ఫోటో దిగారు. ఈ కార్యక్రమం లో స్టేట్ RTI సెక్రటరీ దస్మాంతుల వేణుగోపాల్, స్టేట్ యూత్ సెక్రటరీ కనకల ఈశ్వర్రావు, స్టేట్ సంస్కృత విభాగం సెక్రటరీ కంటుముచ్చు సాగర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగల రామరాజు, జిల్లా సెక్రెటరీ అబ్బిరెడ్డి ఆదివిష్ణు, జిల్లా ఆర్టిఐ ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపల్లి శివ,సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ యాసిన్,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవర మహేష్, వార్డ్ నాయకులు సూరిని రాము, కొణతాల కృష్ణవేణి, చాపల నూకరాజు, పతోజి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ డి టి సంస్థ డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ ని కలిసిన జిల్లా టిడిపి నాయకులు, వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు ..



**నార్పల ఏప్రిల్ 7, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల పాపకు అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మాంచు ఫెర్రర్ నీ కలవగా అతను సానుకూలంగా స్పందించి ఆ చిన్నారి వైద్యానికి తోడ్పాటును అందిస్తామని ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ స్పందించారు. ఆర్డిటి సంస్థ ఎఫ్సిఆర్ఎ ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేసిన నేపథ్యంలో అర్డిటి సంస్థ కార్యాలయంలో ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛూ ఫెర్రర్ గారిని జిల్లా టిడిపి నాయకులు, వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలు ఎప్పటికీ మరువలేని అన్నారు. ఆర్డిటి సంస్థ విద్య, వైద్యం కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు.



# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మదు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# అంతర్జాతీయంగా అనిశ్చితి

## ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

## నష్టాలతో ప్రారంభం అయిన దేశీయ మార్కెట్లు

**ముంబయి,ఏప్రిల్7 :** అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ÷నాన్స్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.93గా ఉంది.

# ఆంధ్రజ్యోతిపై దాడి దుర్మార్గం

## తీవ్రంగా ఖండించిన మీడియా సంఘాలు

**అమరావతి,ఏప్రిల్7 :** హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడికి ప్రయత్నించడంపై మీడియా సంఘాలు స్పందించాయి. ఈ దాడిని ఐకేయూ, ఏపీయూడబ్ల్యూజే, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్, ఆర్ఎన్ఎ న్యూఏజెన్సీలు తీవ్రంగా ఖండించాయి. ఒక మీడియా సంస్థను నిర్వహిస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇలాంటి చర్యలకు సొంత పార్టీలోని వారిని ఉసిగొల్పటం మీడియా స్వేచ్ఛపై దాడిగా భావించక తప్పదని జర్నలిస్టు సంఘాల నేతలు డి.సోమసుందర్, ఐ.వి.సుబ్బారావు, ఏచూరి శివ (ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్), ఆర్ఎన్ఎ చీఫ్ ఎడిటర్ అవ్వారు రఘు స్పష్టం చేశారు. ఏపీ రాజధానిగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ కొత్త రాజధానిని ఏర్పాటు చేయాలని.. దానికి మావిగన్ అనే పేరు పెట్టాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిపాదించారు. అది కూడా రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందే క్రమంలో వైఎస్ జగన్ ఈ ప్రతిపాదన చేయడం విమర్శలకు తావిచ్చింది. నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ తన కొత్త పలుకులో ప్రత్యేక కథనాన్ని రాశారు. దీనిపై వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున మండిపడ్డాయి. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలతో ఆ పార్టీలోని కీలక నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి.. స్పందించారు. అందులోభాగంగా మంగళవారం హైదరాబాద్ ఫిలింనగర్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి.

# రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

- ఇండస్ట్రియ్ పార్క్ పేరుతో భూ దందా
- బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్7 :** ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా

**ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు**

**హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు**



**హైదరాబాద్,ఏప్రిల్7 :** పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మండల కేంద్రంలో ఎచ్ పి.వి వ్యాక్సినేషన్ డాక్టర్ తేజశ్రీ





**వెల్గటూర్, ఏప్రిల్ 07 (చట్టం):** జగిత్యాల జిల్లా వెల్లటూర్ లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎచ్ పి వి వ్యాక్సినేషన్ 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వ్యాక్సినేషన్ వేయడం జరిగింది కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ చంద్ర లీల సూపర్వైజర్ శ్రీనివాస్ స్టాఫ్ నర్స్ పాల్గొనడం జరిగింది.

## మహిళా సంఘం నిర్మాణ పనులు ప్రారంభం



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 7 ,( చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామం లో సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఆధ్వర్యంలో మహిళా సంఘం స్లాబ్ పనులకు పూజ నిర్వహించి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్,కొలువుల మల్లేశం,కళ్లేపల్లి మమత, బరిగే రాధా రమేష్ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్,మహిళా సంఘం మండల అధికారులు,మహిళా సంఘం సబ్యులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఏప్రిల్ 7 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు వేతనాలు ఇవ్వాలని, ప్రత్యేక హక్కులు కల్పించాలని, ఇన్సూరెన్స్ లు అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించినట్లయితే లక్ష మందికి పైగా ఉన్న వార్డు సభ్యులకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంఘం నేతలు తిరుమల,నాగుల సాంబయ్య గౌడ్,గంగాధర వెంకటరమణ జమున తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

**బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల**

**నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్**



నాగర్ కర్నూల్,ఏప్రిల్7 : తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నుండి మేడి మహేష్‌ను తొలగించిన రాష్ట్ర నాయకత్వం

**ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం.**

**కరీంనగర్ జిల్లా కమిటీ**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 7 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ సంఘానికి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ ను పదవి నుంచి తొలగిస్తూ సోమవారం రోజున సంఘం రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంది. సంఘం రాష్ట్ర నాయకులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సంస్థ విధానాలకు విరుద్ధంగా వ్యవహరించడం, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వేదికలపై కులాల మధ్య అంతర్గత విభేదాలు తలెత్తేల మాట్లాడటం, వంటి అంశాలపై చర్చించిన అనంతరం సంఘం అప్రతిష్ట పాలు అయ్యే పరిస్థితిని గమనించి రాష్ట్ర నాయకత్వం ఈ చర్యను తీసుకున్నట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ ఁ బి గెస్ట్ హౌస్ లో కరీంనగర్ జిల్లా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, సంస్థ క్రమశిక్షణ చర్యల కింద సంఘం యొక్క ప్రయోజనాలు కాపాడేందుకు ఈ రాష్ట్ర అధ్యక్షులు ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఇకపై తొలగింపునకు గురైన వ్యక్తికి ,ఈ సంఘం కార్యకలాపాల్లో ఎలాంటి బాధ్యతలు ఉండవని స్పష్టం చేశారు.


Educate ! Agitate!! Organise!!!
AIAYS
ALL INDIA AMBEDKAR YUVAJANA SANGAM
Telangana State, Hyderabad
Regd. No. 1033/77
Central Office: Jai Bheem Bhavan, Chintal Basthi Khairatabad Hyderabad-04
Corr. Address: # 10-1-517, Chintal Basthi Khairatabad, Hyderabad-500004.
E-mail: aiays.india@gmail.com

S. Varun Kumar, National Co-Ordinator, Cell: 92465 86254
Kadaram Vinay Kumar, State President, T.S., Cell: 84980 03781

Chief Advisors: T. Padma Rao, G. Shanker, K. Yadagiri
Working President: Bonkuri Madhu
Vice Presidents: Begari Raju, M. Rajesh, K. Ramchandar, N. Lakshmi Narayana, K. Satish, B. Venkatesh
Secretary General: P. JAYAPRAKASH, Cell: 93945 69759
Treasurer: B. Promod Kumar, Cell: 9392525377
Gen. Secretary: M. Mahesh, T. Sandeep, M. Ramesh
Joint Secretaries: N. Sridhar, T. Yadaiah
Org. Secretaries: P. Rajesham, LathaSri, D. Applaraju, P. Ashok
Executive. Members: S. Praveen, S. Vijay Krishna, Dinesh, Preetham

Ref: No. : AIAYS/ Date: 06-04-2026

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేశ్‌గారు తేది 05.04.2026 న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆశయాలకు వ్యతిరేకంగా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేసినారు. అది పత్రిక మరియు సోషల్ మీడియాద్వారా ఆయన మాట్లాడిన విషయాలు అభ్యంతరకరంగా ఉన్నాయి. కావున రాష్ట్ర కార్యవర్గము మేడి మహేశ్ వ్యాఖ్యాలను పూర్తిగా ఖండిస్తున్నాము. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కులసంఘం కాదు.ఇది అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడినటు వంటి సంస్థ. వ్యక్తిగత విషయాలకు తావు లేదు. మేడి మహేశ్ మాట్లాడిన విషయాలు తన వ్యక్తిగతమైనవి. సంఘం వీటితో ఏకీభవించడం లేదు. కావున మేడిమహేశ్‌ను సంఘం నుండి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పదవి నుండి తొలగిస్తున్నాం.

ఇట్లు

మామిడిపల్లి బాపయ్య, జాతీయ ఉపాధ్యక్షులు
కాదారం వినయ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వంతడుపుల్ల సంపత్ కుమార్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్. రాష్ట్ర నాయకులు సాంబారీ. కొమురయ్య , వంతడుపుల బాబు , మరియు జిల్లా నాయకులు మాడుగుల ఓదెలు, బూత్కూర్ కాంతా,గోట్టే అర్జున్ , సంగుపట్ల మల్లేశం, పార్నందు జలపతి , కోయడ మురళి, కల్లేపల్లి అరవిందు, మేకల సునీల్ కొమ్ము సంపత్, ఎలుకపెల్లి సుధీర్, మల్లేశం శ్రావణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర స్థాయి క్లస్టర్ ఇంచార్జి ల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు





**నార్వల ఏప్రిల్ 7, (చట్ట) న్యూస్ :** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర స్థాయి క్లస్టర్ ఇంచార్జ్ ల వర్క్ షాప్ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు గారు క్లస్టర్ ఇంచార్జ్ ల సభ్యులతో సమావేశం నిర్వహించి వచ్చే రాబోయే రోజుల్లో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన విధివిధానాలు గురించి శిక్షణ ఇచ్చారు.మీరు నిరంతరం యూనిట్, బూత్ , గ్రామ మండల కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు.గత ఎన్నికల ఫలితాలు, స్థానిక రాజకీయ పరిస్థితులను బట్టి వ్యూహాత్మకంగా ఆలోచించి బూత్, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. క్లస్టర్ ఇన్చార్జిగా ఉన్న డివిజన్లో వారానికి ఒకసారి విజిట్ చేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, క్రమశిక్షణ మీ ప్రవర్తనలో ప్రతిబింబించాలన్నారు. ప్రజల్లో సదాభిప్రాయం కలిగేలా మీరు గత ప్రభుత్వాల వైఫల్యాలను సమర్థంగా తెలియజేయాలన్నారు. అదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అధికార వ్యతిరేకత పెరగకుండా నిరోధించడానికి రాజకీయంగా సున్నితమైన ప్రాంతాలను నిశితంగా పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర శిక్షణా తరగతుల కో ఆర్డినేటర్, ఏమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు గారు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర ఆధ్వర్యంలో సూక్ష్మ అధ్యయన విశ్లేషణ రెండు రోజుల కార్యశాల







**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ఏప్రిల్ 7 ,(చట్టం బ్యూరో) :** స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ బి ఎం ఎం ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యశాల అనువుల యొక్క స్పెక్ట్రా మరియు నానో మెటీరియల్ సూక్ష్మ అధ్యయన విశ్లేషణ గూర్చి జరిగిన కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమేష్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అణువుల యొక్క నిర్మాణం గూర్చి తెలియని అణువుల నిర్మాణాలను సమూహంలో గల అణువుల సంఖ్యను సమూహంలోని మలిన సమూహ, సంబంధము కాని అణువుల గుర్తింపులో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని యువత పరిశోధనల వైపు ప్రయోగాలపై దృష్టి సారించాలని తెలియజేశారు, కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ జి విజయలక్ష్మి, డాక్టర్ ఎం సరసిజా శాతవాహన యూనివర్సిటీ, డాక్టర్ ఆర్ మధు లు పాల్గొని విస్తృత ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ ఆర్ సంజీవ్, టీ కరుణాకర్, డాక్టర్ ఏ శంకరయ్య, పి రాజేష్ ,డాక్టర్ కే సునీత, ఐ గోపి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు . 100 డేస్ ఇన్షియేటువ్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ విద్యార్థులకు చదువుల పై ఆసక్తిని పెంపొందించి రసాయన శాస్త్ర ప్రయోగాలపై పరిశోధనలపై ఈ విస్తృత ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు మేజర్ ఆర్ సంజీవ్ తెలిపారు.

## పోగొట్టు కున్న ఫోన్ ను అందజేసిన రూరల్ పోలీసులు




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 7,( చట్టం బ్యూరో) :** మార్చి ఒకటవ తేదీన ఇష్తేఖర్ అహ్మద్ తన వివో ఫోన్ ను బొమ్మకల్ గ్రామంలో పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా ఆ ఫోను ఆదిలాబాద్ లో ఉన్నదని కనుక్కొని ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ ఆ ఫోన్ ను రికవరీ చేసి మంగళ వారం రోజు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్ ను సంబంధిత యజమాని అయిన ఇష్తేఖర్ అహ్మద్ కి అప్పగించారు.

## బూరుగుపల్లి గ్రామంలో సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**బోయిన్ పల్లి మండలం/ఏప్రిల్ 7,( చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలంలోని బురుగుపల్లి గ్రామానికి సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఉపసర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అతికం చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండలంలో కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**బోయిన్ పల్లి మండలం/ఏప్రిల్7 ,(చట్టం న్యూస్)**
చైర్మన్ : కత్తరపాక రవీందర్
వైస్ చైర్మన్ : గుంటి శంకర్
సభ నిర్వకుడు : బొడ్డు తిరుపతి
ప్రధాన కార్యదర్శి: పెగ్గర్ల శేఖర్
సంయుక్త కార్యదర్శి: గుడ్ల శ్రీనివాస్
కార్యక్రమ నిర్వాహకులు: అక్కనపెల్లి కర్ణాకర్
క్యాషియర్: తొంటి మధుకర్
**కమిటీ ఆర్గనైజేర్స్ :**
కన్నం రాజు, బత్తిని కమలాకర్, కన్నం సాగర్ , అల్వాల అజయ్
ఎడపల్లి అంజయ్య , కమిటీ అడ్వైజర్స్: దాసరి సుధాకర్, కొంకటి రమేష్, ఈ అంబేద్కర్ జయంత్ ఉత్సవ కమిటీ గౌరవ మండల సర్పంచులు మండల అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## ఇండియా స్కిల్స్ జాతీయ స్థాయి పోటీలలో ఎన్ ఆర్ ఐ విద్యార్థి అద్భుత ప్రతిభ



ఇటీవల నోయిడా (ఢిల్లీలో) లో జరిగిన ఇండియా స్కిల్స్ జాతీయ స్థాయి పోటీలలో డాక్టర్ ఆర్ వి ఆర్ ఎన్నారై డీమ్డ్ టు బి యూనివర్సిటీ డేటా సైన్స్ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి జీ.శ్రీనివాస్ సాఫ్ట్వేర్ టెస్టింగ్ నైపుణ్యాల్లో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించి, బంగారు పథకంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి సాధించాడుఅద్భుత ప్రదర్శన తో ప్రథమ స్థానం సాధించిన శ్రీనివాస్ కు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ వీణ మరియు జజూా శ్రీ జి.గణేష్ కుమార్ IAS గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్యాసంబంధ విషయాల్లోనే కాకుండా, నైపుణ్య పోటీల లో సైతం అద్భుత ప్రదర్శనతో రాణిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో అంచలంచెలుగా విజయాలు అందుకున్న జి శ్రీనివాస్ ను యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ రావి వెంకటరావు గారు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కెఆర్ఎస్ సాంబశివరావు గారు, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ జి.సాంబశివరావు గారు, డాక్టర్ శ్రీ నాగ భాస్కర్ గారు, రిజిస్ట్రార్ బి .రాఘవరావు గారు, సీఈవో శ్రీ తేజ సాయి గారు, యూనివర్సిటీ నైపుణ్యాభివృద్ధి విభాగం సమన్వయకర్త డాక్టర్ గోరంట్ల ఆదిలక్ష్మి గారు మరియు సి ఎస్ డి విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ వెంకట మురళీకృష్ణ గారు పాల్గొని శ్రీనివాస్ ను అభినందించారు.

## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఓ మనిషి మంచి తత్త్వమే మానవత్వం



మనిషిలోని మంచి
తత్వమే మానవత్వం
మంచికి మానవత్వానికి
డబ్బుతో పనిలేదు
ఆర్ద్రత ఆదరణ కలిగిన
మనసు ఉంటే చాలు

జనహితమే మన
అభిమతమైతె
అలకల్లోలాలు
అలజడులు
అంతమవుతాయి
మానవత్వం లేని
మేధస్సుకంటే
మేధస్సు లేని
మానవత్వం
మంచిది

నిజమైన మిత్రులకు
మించిన ఆస్తి లేదు
స్నేహానికి కులం మతం
ప్రాంతం భాషా రంగు
ఎల్లలు అక్కర్లేదు
ఇరువురి మనసులోని
భావనలు కలిస్తే చాలు
ఒక చిరునవ్వుతో స్నేహం
మొదలౌతుంది
భరోసా భద్రతనిస్తుంది
షేరింగ్ కేరింగ్ కు
కేరాఫ్ గానిలుస్తుంది
స్నేహం దీపం లాంటిది
చీకట్లో గమ్యాన్ని
చూపిస్తుంది

మన మంచి మాట
మనపైన వున్న కోపాన్ని
అంతం చేస్తుంది

మంచి మాటల
పూతోటలో మానవత్వం
పరిమళిస్తుంది
ఆనందం ఆత్మతృప్తి
చేకూరుతుంది

ఒక మంచి చూపు
అనుబంధాలను
ఆత్మీయతను
రక్షిస్తుంది
మన వ్యక్తిత్వమే
మన జీవితాన్ని
మార్చేస్తుంది

సముద్రంలో అలలు
ఎన్ని వున్న అందులో
తీరాన్ని చేరేవి కొన్నే
జీవితంలో ఎందరు
బంధువులు
స్నేహితులు
ఉన్న మనసులో
వుండేది కొందరే
వారే నిజమైన
స్నేహితులు
ఆత్మీయులు

తనకు ఎప్పుడు
కష్టాలు రావద్దు
అనుకోవడం
మనిషి తత్వం
తనకు వచ్చిన
కష్టం ఎవ్వరికీ
రావద్దు అనుకోవడం
మానవత్వం

ఆరోగ్యాన్ని మించిన
ఆస్తిలేదు
నమ్మకాన్ని మించిన
తృప్తి లేదు
జీవితాన్ని మించిన
పుస్తకం లేదు
అంతరాత్మను
మించిన గురువులేదు
అనుభవాన్ని
మించిన పాఠం లేదు

మమత మానవీయత
పునాదులపై
మానవ సేవచేద్దాం
మర్యాద మన్నన
సంతృప్తిని సంపదగా
పొందుదాం

మనిషి ఆశావాదంతో
జీవించాలి
చీకటిని నిందిస్తూ
కూర్చునే కంటే
ఓ కొవ్వొత్తిని
వెలిగించండి
చీకటిని తొలగించి
వెలుగును ఇచ్చే
దివ్వెల మైదాం
హింసా రహిత
సమాజ స్థాపనకు
ఉద్యమిద్దాం.

నేదునూరి కనకయ్య
పూర్వ అధ్యాపకులు
ఇండిపెండెంట్ జర్నలిస్టు
రచయిత
అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్
9440245771

చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్రత్యామ్నాయం వెతుకు



ప్రకృతి విధ్వంసం
సహజ వనరుల మాయాజాలం
కరువు కాటకాలకు కారణం
జరిగే విపత్తులకు సంకేతం
గ్యాస్ కొరత,నీటి కొరత
ఎరువు కొరత
ఆహార ఉత్పత్తుల కొరత
మానవ మనుగడకు అడ్డుకోత
మనిషి తప్పిదాలకు సాక్ష్యం
జీవన ప్రమాణాలు
అతలాకుతులం
గ్రహించలేని మానవులకు కష్టం
సగటు జీవితాలకు తీరని నష్టం
ప్రాణాలకే ప్రమాదం
ఆధిపత్య భావజాలం
విచ్ఛిన్న వినాశనానికి సంకేతం
రాబోయే ప్రమాదాలను పసిగట్టి
ప్రకృతి చెపుతుంది
ప్రత్యామ్నాయం వెతుక్కోవాలని
లేకుంటే వెతలు తప్పవని
ఇస్తుంది సంకేతం
ప్రత్యామ్నాయాలే పరిష్కారం
అందుకు కావాలి
అందరు సంసిద్ధం
అశ్రద్ధ చేస్తే తప్పదు మూల్యం

ఉపవాసమే నీకు ఆధారం
గ్యాస్,నీరు,చమురు
పొదుపుగా వాడితే ఊరట
లేకుంటే రోజంతా తండ్లాట
ఎరువుల కోత
రైతుకు లేదు భరోసా
భరోసా లేని బ్రతుకు
సుడిగుండంలా తిరుగు

కవి రచయిత
నక్క కుమారస్వామి
వంగపహడ్ -హన్మకొండ

చట్టం సాహితీ లోకం 95814 19999

## కవిబ్రహ్మ - తిక్కన సోమయాజి



1.
మనుమసిద్ధికి మంత్రి తానై
కవిగ ఆస్థానమున ఉండెను
మహాభారతమనువదించెను
ఉభయ కవిమిత్రుడయ్యెతాన్

2.
పంచదశపర్వములు తానే
ఒక్క చేతిన అనువదించెను
కవి బ్రహ్మగ బిరుదుగాంచెను
తెలుగువారల మదిని నిలిచెను

3.
గోనబుద్ధారెడ్డి కవియును
కేతన, మంచన, మారయును
కాచరెడ్డియు, విఠల రెడ్డియు
తిక్కన కవి సమకాలికులే!

4
అలతి పదములు తేట తెనుగున
నాటకీయత లక్షణముగాన్
హరి హరనాధ తత్త్వమీయన
ఒక్కటే అని తెలియజేసెను

5.
యజ్ఞముసలిపి సోమయాజిగ
రాజనీతికి మారుపేరుగ
నిర్వచనోత్తరరామాయణ
గ్రంథరాజము వ్రాసెతిక్కన

6.
కవుల త్రయమున ద్వితీ యునిగా
కావ్య జగతిన శాశ్వతముగా
విజయసేనము, కృష్ణ శతకము
రచన చేసియు ఘనత నొందెను.

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య (టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## అంటరానితనం... "మంటల్లో మహాజ్ఞాని"..!



రాక్షస మూకలైన
రోమా సైనికుల చెరలో
చిక్కి కల్వరి గిరిపై ఏసు క్రీస్తు
ఆనాడు అనుభవించె సిలువ శిక్ష...
అంతకన్నా ఘోరం ఈ కులవివక్ష...!

అంటరానితనంతో అడుగడుగునా
అవమానాల అగాధాల్లో మునిగి
అసమానతల అగ్నిజ్వాలల్లో కాలుతూ..!

సముద్రంత బాధను గుండెల్లో మోస్తూ...
పిడుగులవంటి కష్టాలను తట్టుకొని...
ఒకవైపు మాటిమాటికి చాటుమాటుగా
కులసర్పం కాటు వేస్తున్నా...!

మరోవైపు కసితో...కక్షలతో
కాలసర్పాల్లా విషం చిమ్మే అగ్రకుల
రాజకీయనాయకుల కుట్రలతో
కుతంత్రాలతో కుయుక్తులతో...
అమృతం పంచే పోరాటంలో
స్వజాతి వంచనలకు గురైనా...!

సమస్యల సుడిగుండాల్లో చిక్కి
దుఃఖాన్ని దిగమింగుతూ...
దిక్కుతోచని స్థితిలో
ఉక్కిరిబిక్కిరౌతూ...!

ఒక్కడే ఒక సైన్యంలా
ఒంటరిగా పోరాడి పోరాడి...
ఓటమిని ఒడిసిపట్టినవాడు...
గెలుపు గుర్రాలను
అధిరోహించినవాడు...!

అస్పృశ్యతనే శాపంతో
గుడికి... బడికి...నీటి చుక్కకు
తన జాతినిదూరం చేసినా...
ఆస్తి...ఆయుధం...
అన్నిటినుంచి వెలివేసినా...!

కులరక్కసి ఉక్కు పిడికిలిలో
చిక్కి ఉక్కిరిబిక్కిరయ్యే
తన దళిత జాతిని
రక్షించాలనే సంకల్పంతో
విహంగంలా విదేశాలకు ఎగిరి...!

విజ్ఞానాన్ని సేకరించి...
రాజ్యాంగాన్ని రచించి...
పోయిన బహుజనుల హక్కుల్ని
తిరిగి సాధించిన మహామేధావి...!

తన జ్ఞాన ఖడ్గంతో
ముళ్ళ కంచెలను చెరిపి...
అదృశ్యపు సంకెళ్ళను తెంచి...
చివరిశ్వాస వరకు అన్యాయంపై
ఆరని అగ్నిజ్వాలై...విరుచుకుపడి...!

అణగారిన వ్యక్తిలోని
అనంతశక్తిని వెలికితీసి...

నల్లత్రాచులా బుసలుకొట్టే ధైర్యంతో
గాలికొట్టిన బంతిలా మళ్లీ పైకెగసిన
అంబేద్కర్ ఆత్మవిశ్వాసం...అనంతం..!

అట్టడుగున నెట్టినా...
పాతాళంలో పడదోచినా...
నిప్పురవ్వలా...తారాజువ్వలా...
రామబాణంలా...దూసుకొచ్చిన
విప్లవ కెరటం...అగ్ని శిఖరం...
అమరజీవి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్..!

ఎన్ని అక్రమాలు...
ఎన్ని అన్యాయాలు...
ఎన్ని అవమానాలు...
ఎన్ని అవహేళనలు...
ఎన్ని అడ్డంకులు...
ఎన్ని అవరోధాలు... అన్నీ
చిత్రహింసల తుపానైచుట్టుముట్టినా..!

బండరాళ్లతో కొట్టినా...
మళ్లీ మళ్లీ పైకెగసిన ఫీనిక్స్ పక్షి..
ముళ్ళబాటలను పూలతోటలుగా...
విసిరిన రాళ్లను విజయానికి మెట్లుగా
మార్చుకున్న మహా విప్లవ వీరుడు...!

పోరాట యోధుడు...
ధీరుడు...మగధీరుడు...
ఘనుడు...త్యాగధనుడు
జ్ఞాన సూర్యుడు...ప్రజ్ఞా శిఖరం...
అణగారిన వర్గాల...ఆశాకిరణం...
అమరజీవి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్..!

జయహో...జయహో...ఓ అంబేద్కర్
మహాత్మా...జయహో జై భీమ్...జై భీమ్.

(అంబేద్కర్ జయంతి సందర్భంగా
(అంబేద్కర్‌కిదే నా అక్షర హారతి...)

రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్, హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఆందోళన ఎందుకోయి?




జీవితమే ఒక పరీక్ష.. మధ్యన చిన్న పరీక్షలకు ఆందోళన ఎందుకోయి?
రేపటి పరీక్షలకు నేటి పరీక్ష కేవలం సన్నద్ధతేనోయి.
పాఠశాలకు నిత్యం వెళ్ళాలి. పాఠాలను శ్రద్ధగా వినాలి.
క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలి. బుద్ధిగా నీవుండాలి.
విత్తనము నాటిన దగ్గర నుంచి, పంట దిగుబడి తీసేవరకు,
కలుపు తీసే దగ్గర నుంచి, పంట కోసేవరకు నిత్యం రైతుకు పరీక్ష
మార్కెట్ షేరు ధరల ఎగుడుదిగుడులతో వ్యాపారులకు పరీక్ష.
క్రికెట్ ప్రీమియరు లీగునందు ఆడే ప్రతి బంతీ, కొట్టేవారికి ఒక పరీక్ష.
శ్రద్ధగా పాఠం విని, మెదడులో భద్రంగ దాచుకుంటే పరీక్ష తేలికౌను.
ప్రశ్నలను ముందుగా చదివి చేసుకోవాలి అర్థము. రాయాలి జవాబులు.
ఇష్టంగా చదివితే కష్టమైన పరీక్ష ఏదీ లేదురా! అంతా మనకు ఆటేరా!

ఏ పరీక్ష ఎదురైనా మనసులోన నీవు ధైర్యాన్ని నింపుకోవోయి.
మదిలోన ఒత్తిడి పెంచుకొని, అసలు విషయాన్ని మరువకోయి.
పరీక్షలలో విజయానికి సన్నద్ధత, సంసిద్ధత భలే ముఖ్యమగునోయి.
సాధన చేయమురా విద్యార్థీ! సాధ్యము కాని పరీక్ష ఏదీ లేదురా!
సందేహాలు తలెత్తినచో ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకో!
ఎంత కఠినమైన పరీక్షనయినా, ఒక సవాలుగ తీసుకొనరా!
పరీక్షహాలులో రాసే పరీక్షలను కూడ గ్రౌండులో ఆడే ఆటలా భావించరా!
తేలికయిన సమతుల్య ఆహారాన్ని మాత్రమే,శ్రద్ధగా ఇష్టముగ భుజించరా!
పరీక్షల సమయాన ప్రశాంతంగా, సరిపడ నిదురపోరా ఓ విద్యార్థీ!
ఫలితాలు సానుకూలమగును, పరిశ్రమను చేసిన నిత్య విద్యార్థీ!
సరిపడ వనరులను సిద్ధం చేసుకొని, పరీక్షలకు సిద్ధం అనరా! కార్యార్థీ!

పేరు: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## ఒకడున్నాడు



వెతకగా వెతకగా ఒకడున్నాడు
దేవుడో దయ్యమో
సాధువో అర్చకుడో
మేదావో మొరటోడో
రైతో ఉద్యోగో గట్టోడో
మొండి వాడో
మెతకోడో ముచ్చోడో
శక్తో భక్తో మాయో మంత్రమో
కుర్రాడో ముసలోడో
చదువరో సంస్కారో
ఆత్మో పరమాత్మ నో
పెత్తం దారులను ఎదురించేందుకు కాలు దువ్విన వాడు
ఒకడున్నాడు అన్యాయం
అక్రమం అరాచకం కుల్లు
కుతంత్రం కుట్రలను చేధించేందుకు ఒకే ఒకడున్నాడు ...

డి చాంద్ బాషా రచయిత

చట్టం సాహితీ లోకం 95814 19999

## మన పరివర్తన పవిత్రం...!



మన పేరు ప్రభంజనం
మన మాట నిప్పుకణం
మన వలపు ప్రయాణం
మన పాట ప్రారంభం
మన ఆట ఆరంభం
మన మాట మలయమారుతం

మన అడుగుతో ప్రళయం
మన చూపులో చల్లదనం
మన పిలుపులో తియ్యదనం
మన చేతల్లో చిలిపితనం
మన హృదయం విశాలం
మన మనసు మల్లెల వనం

మన రాతల్లో రసరమ్యం
మన వలపుల్లో వయ్యారం
మన కవితల్లో కమ్మదనం
మన ప్రియ వచనం
మన ప్రేయసఖి వదనం
మన సోయగాలు అనంతం

మన ఆట ఆనందభరితం
మన మాట మధురం

మన నాజూకుతనం
మన మనసు మల్లెలభరితం
మన తనువు తన్మయం
మన నడత అపురూపం

మన ప్రవర్తన పరిమళం
మన పరివర్తన పవిత్రం
మన ప్రేమ అజరామరం ...!
మనిద్దరం ఒకటవుదామని ఆశిద్దాం
కలిసిమెలిసి వుందాం
కలకాలం నిలబడదాం

రచన:- వేనాప
వేంకట నారాయణ పరిమి
కోదాడ
98584 32533..

చట్టం సాహితీ లోకం 95814 19999

## అపురూపమైన ఆహార్యము

**(వెన్నెల జల్లులు)**



నిండు దుస్తులు తెచ్చునుగ మనిషికి అంగరక్షణము,

నగ్న శిల్పమునకు వస్త్రము గాదే భూషణము,

ఆకర్షణము లేని చిత్రము కలిగించు వికారము,

ఆదిలో అగ్గికంటిది ఆహార్యము లేని ఆకారము,

అందుకే యెవరిని చేయరాదు మనసార వెటకారము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

చట్టం సాహితీ లోకం 95814 19999

--------

## శ్రీ లక్ష్మీదేవి మహాత్మ్యము



భౌతికాధ్యాత్మిక భావజాడ్య మూడ్చవే
మాత త్రైలోక్య కుటుంబినీ గావవె

జ్ఞానధర్మ మైశ్వర్యశాంతి దయారోగ్య రూపి
మానిత పూర్ణశ్రేయద పూర్ణశక్తి స్వరూపిణి
జననీ దారిద్ర్యమూడ్చ శరణాగతి గోరితిని
నీ నందనుడ నేడుగడవంచు గొల్చితిని

హరిప్రియ జగజ్జనని సురేశ్వరీ పాహిమాం
పరాత్పరి నీదయతో శాంతి సంపదలునగు
ఉరుకష్టాలుడుగు జీవితము భవ్యముగానగు
వేరే శరణేల నా విశ్వము నాధారమీవు

ఆందోళన తోకముడుచాత్మశాంతి ఇన్మడించు
కందర్పుని తల్లీ బృందారకులకు కల్పవల్లి
ఇందీవర శ్యామునాలి ఇందిర వానందమమ్మ
మందగమన విశ్వాస మాత్మశుద్ధి భక్తినిడుము

ఎదలోని వెలుగీవు జ్ఞానాభయ సంతృప్తివి
హ్లాదాకాంక్షల నిలయవు నిత్యసత్య శుభదవీవు
హృదయస్థాగస్త్య స్తుత్య ఇక్కట్టుల పరిమార్చు
సదమలాంతరంగజ్యోతి శంకరుని కరుణించు

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం
రంగారెడ్డి
చరవాణి::9160297956

## పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్,ఏప్రిల్7 : తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.





# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల





అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్





బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది.





తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో
ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷-లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట.
అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

# అవును పెళ్లయ్యింది.. నలుగురు పిల్లలు



## విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.




# సిఎస్‌కెకు ఏమయ్యింది?



### నాయకత్వ సమస్యతో సతమతం

### వరుసగా మూడు మ్యాచ్‌లు ఓటమిపై ఆందోళన

**చెన్నై,ఏప్రిల్7 :** ఐపిఎల్ మ్యాచ్‌లో అతి పేలవ ప్రదర్శనలో చెన్నై సూపర్‌కింగ్ సిఎస్‌కే ముందున్నది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ధోనీ అందులో ఉన్నంత సేపు ఊపులో ఉన్న సిఎస్‌కె ఇప్పుడు అత్యంత పేలవ ప్రదర్శన ఇస్తోంది. సొంత మైదానం చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా.. అనేది సగటు ప్రతి చెన్నై అభిమానిని కలచివేస్తోంది. ధోనీ కెప్టెన్సీ త్యాగం చేసిన తర్వాత రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఆ జట్టు ఆడిన 22మ్యాచుల్లో ఏకంగా 14 మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఒకప్పుడు చెన్నై సూపర్‌తో మ్యాచ్ అంటే ప్రత్యర్ధి జట్లకు వణుకు పుట్టేది. అంతటి గొప్ప రికార్డు చెన్నై సూపర్‌కింగ్స్ సొంతం. ఆ జట్టు అత్యధికంగా ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2010, 2011, 2018, 2021, 2023లలో ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై.. ఆ తర్వాత సీజన్ 2024లో ఆడిన 14మ్యాచుల్లో 7మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. ఇక 2025 సీజన్‌లో అయితే.. 14మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి చిట్టచివరి స్థానంలో నిలిచింది. ఇక 2026సీజన్‌లో ఆడిన 3మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడింది. గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 8వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగి కేవలం 127పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు కేవలం 12.1ఓవర్లలోనే ఛేదించింది. ఇక సొంతమైదానం చిదంబరం స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై 209 పరుగుల భారీస్కోర్‌ను కొట్టింది. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు మరో 8బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకొన్న గైక్వాడ్ నిర్ణయాన్ని బౌలర్లు సద్వినియోగం చేసుకోలేక పోయారు.. దీంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 250పరుగుల భారీస్కోర్ చేసింది. ముఖ్యంగా టిమ్ డేవిడ్(70నాటౌట్; 25బంతుల్లో 3ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. అనంతరం చెన్నై 19.4ఓవర్లలో 207పరుగులకే కుప్పకూలింది. ఆర్సీబీ చేతిలో 43పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఈ సీజన్‌లో వరుసగా ఇది మూడో ఓటమి. దీంతో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా.. గైక్వాడ్ కెప్టెన్సీలో చెన్నై ఆడిన 22 మ్యాచుల్లో 14మ్యాచుల్లో ఓటమిపాలైంది. సీజన్ తొలి మ్యాచ్‌లకు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, స్టార్ ఆల్‌రౌండర్ బ్రెవీస్ దూరమయ్యారు. ధోనీ గాయం కారణంగా, ఫిట్‌నెస్ కారణాలతో బ్రెవీస్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యారు. దీంతో కీపింగ్ బాధ్యతలను టీమిండియా టి20 స్టార్, వరల్డ్‌కప్ విజేత సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. పవర్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చెన్నై తదుపరి ఆడే మ్యాచ్‌లకు వీరిద్దరూ అందుబాటులో ఉంటారని సమాచారం. బ్రెవీస్, ధోనీ ఫిట్‌నెస్ సాధించారని వీరిద్దరూ తదుపరి మ్యాచ్‌కు చెన్నై జట్టులో ఎంట్రీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్య ఓవర్లలో విధ్వంసకర బ్యాటింగ్‌తో విరుచుకుపడగల సత్తా బ్రెవీస్ సొంతం. ఇక ఆర్సీబీతో మ్యాచ్‌లో ఓటమి తర్వాత సీఎస్‌కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. 'తదుపరి మ్యాచ్‌వరకు అంతా సర్దుకుంటుందనే అనుకుంటున్నాం. తర్వాతి మ్యాచ్‌కు మాకు ఐదు రోజుల సమయం ఉంది. ఈ ఓటమి బాధించింది. అయితే, మా ప్రణాళికలకు అనుగుణంగా తదుపరి మ్యాచ్‌లో ముందడుగు వేయగలమనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నాడు. చెన్నై తదుపరి మ్యాచ్ సొంత మైదానం చెపాక్ వేదికగా ఏప్రిల్ 11న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

## ప్రపంచ రికార్డును కోల్పోయిన టిమ్ డేవిడ్..!




ఆర్సీబీ విధ్వంసకర ప్లేయర్ టిమ్ డేవిడ్ సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో అదరగొట్టాడు. కేవలం 25 బంతుల్లోనే 70 రన్స్ చేసి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టిమ్ విధ్వంసంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సీఎస్‌కే 19.4 ఓవర్లలో 207 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆర్సీబీ 43 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే టిమ్ డేవిడ్ ఒక్క పరుగు తేడాతో ప్రపంచ రికార్డును కోల్పోయాడు. పురుషుల టీ20 క్రికెట్‌లో 15వ ఓవర్ తరువాత బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడి రికార్డు డానియల్స్ సామ్స్ పేరిట ఉంది. అతడు 2022లో ససెక్స్‌పై 71 పరుగులు చేశాడు. తాజాగా టిమ్ డేవిడ్ 70 పరుగులు చేశాడు. అద్భుత ప్రదర్శన చేసినందుకు గానూ టిమ్ డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అవార్డును తీసుకున్న తరువాత అతడు మాట్లాడుతూ.. రజత్ పాటిదార్‌పై ప్రశంసల వర్షం కురించాడు. నిజం చెప్పాలంటే ప్రస్తుతం నేను ఎంతో సంతోషంగా ఉన్నాను. ఇలా ప్రతి రోజు జరగదు. ఇక కెప్టెన్ రజత్ పాటిదార్ అద్భుతంగా ఆడుతున్నాడు. అతడు ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నాడని డేవిడ్ అన్నాడు. ఇక తాను వివిధ స్థానాల్లో బ్యాటింగ్ చేయడం గురించి మాట్లాడుతూ.. తాను అదృష్టవంతుడినని చెప్పుకొచ్చాడు. తన ఆటను ఎక్కువగా మార్చకుండా ఆడేస్తున్నానని అన్నాడు. ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం ఉంది. సహచరులు, మేనేజ్‌మెంట్ నుంచి అద్భుతమైన మద్దతు ఉందన్నాడు.

## ప్రశాంత్ వీర్‌ను వినియోగించుకోని చెన్నై

ఐపీఎల్ 2026 సీజన్లో 5 సార్లు ఛాంపియన్ అయిన సీఎస్కే పరిస్థితి దారుణంగా తయారైంది. ఆడిన మొదటి మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఎంఎస్ ధోనీ లేని స్పష్టంగా కనిపిస్తుండగా.. కొత్త కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వ లోపాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రూ.14.2 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్‌ను జట్టు సరిగ్గా ఉపయోగించుకోకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వెళ్లడంతో అతని స్థానాన్ని భర్తీ చేస్తాడని భావించి ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ ప్రశాంత్ వీర్‌ను భారీ ధరకు సీఎస్కే దక్కించుకుంది. అయితే గత రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రశాంత్ వీర్‌కు బౌలింగ్ ఇచ్చేందుకు రుతురాజ్ గైక్వాడ్ సుముఖత చూపలేదు. పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ఛేదిస్తున్నా ప్రశాంత్ చేత ఒక్క ఓవర్ కూడా వేయించలేదు. ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు దారుణంగా పరుగులు సమర్పించుకుంటున్నా రుతురాజ్ గైక్వాడ్ ప్రశాంత్ వీర్‌ను బౌలింగ్ వైపు చూడనివ్వలేదు. ఈ పరిస్థితి కేకేఆర్ స్టార్ ప్లేయర్ కామెరూన్ గ్రీన్ ఉదంతాన్ని గుర్తుకు తెస్తోంది. రూ.25.20 కోట్లు పెట్టి కామెరూన్ గ్రీన్‌ను కొనుగోలు చేసినా కేకేఆర్ అతడిని బౌలర్‌గా వాడుకోవడం లేదు. అయితే కామెరూన్ గ్రీన్ విషయంలో గాయం కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి క్లియరెన్స్ లేదని స్పష్టత ఉంది. కానీ ప్రశాంత్ వీర్ విషయంలో ఎలాంటి గాయం సమస్యలు లేవు. అయినప్పటికీ ఓ స్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌ను కేవలం బ్యాటర్‌గా మాత్రమే ఆడించడం సీఎస్కే వ్యూహాత్మక తప్పిదమని విశ్లేషకులు భావిస్తున్నారు. వరుసగా మూడు ఓటములు ఎదురైన నేపథ్యంలో సీఎస్కే యాజమాన్యం తమ వ్యూహాలను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. సంజు శాంసన్ చేరిక కూడా జట్టుకు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. రాబోయే మ్యాచ్‌ల్లోనైనా ప్రశాంత్ వీర్ వంటి ఆల్‌రౌండర్లను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని.. గెలుపుబాట పట్టాలని యెల్లో ఆర్మీ ఆశిస్తోంది. టోర్నీ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది కాబట్టి సీఎస్కే పుంజుకునే అవకాశం ఇంకా ఉంది.



## ఉప్పల్ స్టేడియంలో డిజిటల్ టికెటింగ్ అమలు.. ఏప్రిల్ 13 నుంచి అమల్లోకి!



ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగబోయే ఐపీఎల్ మ్యాచ్‌ల కోసం పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 13 నుంచి జరగనున్న మ్యాచ్‌లకు డిజిటల్ టికెటింగ్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు మల్కాజ్‌గిరి పోలీసులు వెల్లడించారు. ఈ నిర్ణయంతో క్రికెట్ అభిమానులకు స్టేడియంలోకి ప్రవేశించడం మరింత సులభతరం కానుంది.

ఇబ్బందులకు చెక్.. సులభంగా ప్రవేశం

ఇటీవల ఏప్రిల్ 5న జరిగిన ూ=ఎ జం ూూ+ మ్యాచ్ సందర్భంగా టికెట్ల విషయంలో కొందరు ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్టేడియం గేట్ల వద్ద తోపులాటలు, టికెట్ల వెరిఫికేషన్ ఆలస్యం కావడంతో చాలా మంది అసహనం వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, డిజిటల్ టికెటింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు.


స్కానింగ్ విధానం: ఈ కొత్త విధానం ద్వారా ప్రేక్షకులు తమ మొబైల్‌లోని డిజిటల్ టికెట్‌ను నేరుగా స్కాన్ చేసి స్టేడియంలోకి వేగంగా ప్రవేశించవచ్చు.

నకిలీ టికెట్ల నివారణ: డిజిటల్ స్కానింగ్ వల్ల నకిలీ టికెట్లను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు.

భద్రత పటిష్టం

డిజిటల్ టికెటింగ్ అమలుతో పాటు స్టేడియం వద్ద భద్రతను మరింత కఠినతరం చేయనున్నారు. ఏప్రిల్ 13న జరగబోయే తదుపరి మ్యాచ్ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ప్రేక్షకులు ఎటువంటి ఇబ్బంది పడకుండా మ్యాచ్‌ను ఆస్వాదించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మల్కాజ్‌గిరి పోలీసులు స్పష్టం చేశారు.

## ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ అరెస్ట్




ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ చిక్కుల్లో పడ్డారు. మద్యం మత్తులో వాహనం నడిపినందుకు (డ్రంక్ అండ్ డ్రైవ్) సిడ్నీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ ఘటన క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.

వచ్చే నెలలో కోర్టుకు హాజరుకావాలని ఆదేశం

సిడ్నీలో వాహనాల తనిఖీ చేపట్టిన క్రమంలో వార్నర్ పట్టుబడినట్లు తెలుస్తోంది. పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, అనంతరం బెయిల్‌పై విడుదల చేశారు. అయితే, వచ్చే నెలలో ఈ కేసుకు సంబంధించి కోర్టులో హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే ఆస్ట్రేలియా క్రికెటర్లలో ఒకరైన వార్నర్ ఇలాంటి వివాదంలో చిక్కుకోవడం అభిమానులను విస్మయానికి గురిచేస్తోంది.

**పీఎస్ఎల్ ఆడుతుండగానే ఘటన**

వార్నర్ ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ కింగ్స్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లీగ్ మధ్యలో ఉండగానే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ పరిణామం ఆయన కెరీర్‌పై మరియు లీగ్‌లో ఆయన కొనసాగింపుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాక్.. గాయంతో మిచెల్ స్టార్క్ దూరం!




ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ గాయం సమస్యలతో సతమతమవుతున్నారు. భుజం మరియు మోచేయి నొప్పుల కారణంగా ఆయన తదుపరి మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని క్రీడా వర్గాలు వెల్లడించాయి. ఈ సీజన్ ఆరంభంలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఢిల్లీ విజయం సాధించినప్పటికీ, ఇప్పుడు స్టార్క్ లేకపోవడం జట్టు బౌలింగ్ విభాగంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్న తీరును వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోంది.

**ఆస్ట్రేలియా బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే..**

**సన్‌రైజర్స్‌తో పోరుకు సిద్ధం!**

మిచెల్ స్టార్క్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టడం అనేది ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు అనుమతిపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఈ నెల 21న సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరగబోయే కీలక పోరు నాటికి ఆయన జట్టుతో చేరే అవకాశం ఉంది. అప్పటివరకు ఢిల్లీ మేనేజ్‌మెంట్ ప్రత్యామ్నాయ బౌలర్లపై దృష్టి సారించాల్సి ఉంటుంది. స్టార్క్ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ అందుబాటులో లేకపోవడం ఢిల్లీ శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999